క్లుప్తంగా

పులి వాహనంపై పోలేరమ్మ తల్లి



సంగం : మండలంలోని సిద్దీపురంలో ఉన్న పోలేరమ్మ తల్లి ఆలయంలో జాతర మహోత్సవంలో భాగంగా బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు పులివాహనంపై అమ్మవారు దర్శనమిచ్చారు. తొలుత ఆలయంలోని అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పులి వాహనంపై కొలువుదీర్చారు. అనంతరం విశేష పూలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక పూజల నిర్వహించి ట్రాక్టర్‌పై పోలేరమ్మ తల్లిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఇళ్ల ముంగిటకు వచ్చిన అమ్మవారికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు పట్టారు.

డీఆర్‌డీఏ పీడీ విచారణ



మాట్లాడుతున్న పీడీ సాంబశివారెడ్డి

సంగం : మండలంలోని మర్రిపాడు గ్రామంలో ఓ బ్యాంకు కరస్పాండెంట్ పొదుపు నగదు స్వాహా చేసిన ఘటనపై డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి గురువారం సంగంలో విచారణ చేపట్టారు. స్థానిక బ్యాంకులో మేనేజర్‌ను ఆరా తీశారు. అనంతరం పొదుపు సభ్యులను కూడా విచారణ చేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ బ్యాంకు కరస్పాండెంట్ షాజహాన్ తప్పు చేసింది వాస్తవమేనని, ఆ నగదును తిరిగి చెల్లిస్తానని తెలిపినట్లు చెప్పారు. ముందు పొదుపు నగదు రికవరీ చేసే పని చేపడుతున్నామని, అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి వెంట పొదుపు ఏపీఎం విజయలక్ష్మి ఉన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు వైద్యపరీక్షలు



వరికుంటపాడు : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యనిపుణుడు అవినాష్, మండల వైద్యాధికారిణి ఆయేషా గురువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.


బ్రాహ్మణపల్లిలో జేసీఎస్ కన్వీనర్ల సమావేశం నేడు



మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు) : మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఉదయం 9 నుంచి ఉదయగిరి నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్ల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గురువారం తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు ఈ సమావేశానికి తప్పక హాజరుకావాలన్నారు.

ఉపకార వేతనాల పంపిణీ



అనుమసముద్రంపేట : ఏఎస్‌పేట మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో కెనరా విద్యాజ్యోతి ఉపకార వేతనాలను గురువారం పంపిణీ చేశారు. కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ పి.మురగయ్య వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఈ పథకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. 5, 6, 7 తరగతుల వారికి రూ.2,500 చొప్పున, 8, 9, 10 తరగతులు చదువుతున్న ముగ్గురికి రూ.5 వేలు చొప్పున పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ శివకృష్ణ, హెచ్‌ఎం శ్రీహరి పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కొండాపురం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ బ్రహ్మయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ సభ్యుడితో పాటు ఎంపీటీసీ సభ్యులు, మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, అధికారులు హాజరు కావాలని తెలియజేశారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ వ్యవస్థలు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ ప్రజల చెంతకు చేరిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని 18వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వారికి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. బుక్‌లెట్‌లను అందజేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అని ఆరాతీశారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు శరవేగంగా పరిష్కరించి ఇళ్ల వద్దకే సర్టిఫికెట్లు అందజేసేలా జగనన్న సురక్షను అమలు చేశారని తెలిపారు. దీనిని ప్రతి ఏటా రెండు పర్యాయాలు చేపట్టేలా సీఎం వైఎస్ జగన్ ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందన్నారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్ చెప్పారంటే చేస్తారంతే అనే నమ్మకం రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు ఏర్పడిందని చెప్పారు. పేదల పక్షపాతి సీఎం జగన్ అని, పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇ.కిరణ్, వైఎస్సార్‌సీపీ నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనుమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, షేక్ అబ్దుల్ రహీం, గంధం ప్రసన్నాంజనేయులు, కనుపర్తి రాజశేఖర్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, తిరువీధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శికి సంక్షేమ ఫలాలు



శేషమ్మకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే

పట్టణంలోని 18వ వార్డు శివాలయం వద్ద ఉన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య ఇంటికి ఎమ్మెల్యే రామిరెడ్డి వెళ్లారు. కల్లయ్యకు వైఎస్సార్ పింఛన్ కానుక కింద ప్రతినెలా రూ.2,750, భార్య శేషమ్మకు చేయూత ద్వారా ఏటా రూ.18,750, అలాగే ఆసరా నిధులు కూడా అందుతోందని, వారి కుమారుడు విజయ్‌కు అమ్మ ఒడి పథకం అందుతోందని ఎమ్మెల్యే రామిరెడ్డి వారికి వివరించారు. ఇలా వివక్ష లేకుండా ప్రభుత్వం ద్వారా వారికి జరిగిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు.

వలంటీర్ల పాత్ర ఎంతో కీలకం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

సీతారామపురం : సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడంలో వలంటీర్ల పాత్ర ఎంతో కీలకమని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తున్నాయన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రికీ రాని ఆలోచన జగన్‌మోహన్‌రెడ్డి చేశారన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి ఓ వర్గానికి మాత్రమే సంక్షేమ పథకాలను అందించి ప్రజలకు తీవ్రంగా నష్టం చేశాయన్నారు. ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి అందుకు పూర్తి భిన్నంగా ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వీటిని అర్హులకు చేరవేస్తూ వలంటీర్ల వ్యవస్థ ఎంతో అద్భుతంగా పనిచేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్, సిమెంటురోడ్లు తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ ప్రతిపక్షాలు బురదజల్లడం సిగ్గుచేటన్నారు. 2024లో 175 సీట్లలో విజయం సాధించడంపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ధీమాతో ఉన్నారని, అందుకు తగినట్లుగా ప్రతిఒక్కరి సహకారం అవసరమన్నారు. వలంటీర్లు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత లబ్ధి చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మారంరెడ్డిపల్లి సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, జేసీఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, సర్పంచ్ దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ పద్మజ

వరికుంటపాడు : సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని కందుకూరు డీఎల్‌పీఓ పద్మజ పేర్కొన్నారు. మండలంలోని కాంచెర్వు, వరికుంటపాడు గ్రామ సచివాలయాలను ఆమె గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి ఉద్యోగులకు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ సర్వేను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం సూచించిన సర్వేలపై క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర సమాచారం సేకరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. సచివాలయ సేవలను విస్తృత పరచాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేసి వెళ్లాలన్నారు. డ్రెస్ కోడ్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆమె వెంట ఎంపీడీఓ విజయభాస్కర్‌రావు, జూనియర్ సహాయకుడు రామకృష్ణారెడ్డి, కార్యదర్శి సికిందర్ ఉన్నారు.

అందుబాటులో యూరియా

వరికుంటపాడు : వరికుంటపాడు సొసైటీ కార్యాలయంలో రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉందని సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువుల అమ్మకం జరుగుతుందన్నారు. రూ.260కు యూరియా ధర ఉందని, కావల్సిన రైతులు తగిన ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసుకుంటామన్నారు.

వలంటీర్లతో సమావేశం నేడు

సీతారామపురం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వలంటీర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



ఉదయగిరి : 77వ స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి అంబటి రాంబాబు చేతుల మీదుగా పురస్కారం అందుకున్న స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.గిరిబాబును గురువారం ఆయన కార్యాలయంలో మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వరరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, మాజీ సర్పంచ్ జి.ఓబుల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు నారప రెడ్డి, దారపనేని చెన్నయ్య పాల్గొన్నారు.

హెచ్‌ఎంలతో సమావేశం



మాట్లాడుతున్న ఎంఈఓ మస్తాన్‌వలీ

ఉదయగిరి : స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సీతారామపురం, ఉదయగిరి మండలాల్లోని జెడ్పీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో ఎంఈఓలు షేక్.మస్తాన్‌వలీ, తోట శ్రీనివాసులు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు. ఈ మేరకు డీఈఓ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయన్నారు.

ఆక్రమణలు తొలగించండి

- తహసీల్దార్ రమణరావు



ప్రధాన రహదారిని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

అనుమసముద్రంపేట : దర్గా పరిసరాల్లో ఆక్రమణలను వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఏఎస్‌పేట తహసీల్దార్ ఏవీ రమణరావు, ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. సంగం సీఐ రవి నాయక్‌తో కలిసి దర్గా వద్దనున్న ప్రధాన రహదారులను వారు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్లను వెడల్పు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 18 అడుగుల రోడ్ల వల్ల దర్గాకు వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని గుర్తించిన అధికారులు రోడ్లను వెడల్పు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం మూడు నెలల నుంచి కసరత్తు చేసి ఆక్రమణలు తొలగించేందుకు పూనుకున్నారన్నారు. వ్యాపారస్తులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని సూచించారు. లేకుంటే శుక్రవారం జేసీబీల సాయంతో ఆక్రమణలు తొలగించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. వారి వెంట ఈటీపీఆర్టీ యస్దాని, ఏఎస్‌పేట ఎస్సై నరేష్, వైఎస్సార్‌సీపీ నేత జిలానీ, మండల కో–ఆప్షన్ సభ్యుడు సంధాని ఉన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు



మాట్లాడుతున్న జేడీ సుధాకర్‌రాజు

ఉదయగిరి : విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వ్యవసాయాధికారులు, వీఏఏలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్‌రాజు పేర్కొన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండలాల వ్యవసాయ సిబ్బందితో ఆయన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పంట నమోదును వచ్చే నెల 15 నాటికి పూర్తి చేసి ఆర్బీకేల వద్ద 25న జాబితాలు ప్రదర్శించాలన్నారు. 30న తుది జాబితా రూపొందించి ప్రకటించాలన్నారు. జిల్లాలో ఈకేవైసీ చేయించుకోని రైతులు 16,300 మంది వరకు ఉన్నారని, వారిని వీఏఏలు సంప్రదించి నమోదు చేయించాలన్నారు. అర్హులైన కౌలు రైతులకు కౌలు కార్డులు అందించాలన్నారు. వీటి కాల పరిమితి 11 నెలలు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జేడీ కార్యాలయ టెక్నికల్ ఏడీఏ నర్సోజీరావు, స్థానిక ఏడీఏ చెన్నారెడ్డి, మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

రెండు ఘటనల్లో ఆరుగురిపై కేసు

సంగం : మండల పరిధిలో రెండు ఘటనలకు సంబంధించి ఆరుగురిపై గురువారం కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపారు. పడమటిపాళెం పంచాయతీ పరిధిలోని పల్లిపాళెంలో ఆదిశేషయ్య పొలంలోని 124 మామిడి మొక్కలను అతని తండ్రి వెంకట రమణయ్య, తల్లి నెల్లూరు వెంకమ్మ, సోదరుడు బ్రహ్మానందం మరో మహిళ కలిసి పెరికివేశారు. దీంతో ఆదిశేషయ్య సంగం పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్సై నాగార్జునరెడ్డి నలుగురిపై కేసు నమోదు చేశారు. అదే విధంగా కోలగట్ల గ్రామానికి చెందిన కల్పనకు గూడూరుకు చెందిన జయచంద్రారెడ్డితో వివాహమైంది. అయితే కొంతకాలంగా కల్పనను జయచంద్రారెడ్డి, అతని తల్లి విజయమ్మ వేధిస్తున్నారు. దీంతో కల్పన స్వగ్రామమైన కోలగట్లకు వచ్చి ఆమె తల్లిదండ్రులతో కలిసి గురువారం సంగం పోలీసులకు ఫిర్యాదు చేయగా, జయచంద్రారెడ్డి, అతని తల్లి విజయమ్మపై ఎస్సై వేధింపుల కేసు నమోదు చేశారు.

దాడి ఘటనలో ఇరువర్గాలపై కేసు నమోదు

జలదంకి: మండలంలోని తొమ్మిదో మైలులో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనలో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు జలదంకి ఎస్సై పి.ఆదిలక్ష్మి గురువారం తెలిపారు. గంగపట్ల మాలకొండయ్య, పరుసు మహేష్ కుటుంబకలహాల నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడిన ఘటన తెలిసిందే. దీంతో గంగపట్ల మాలకొండయ్యతో పాటు అతని వర్గమైన సుబ్బారావు, మరో ఐదుగురిపై, అలాగే పరుసు మహేష్‌తో పాటు అతని వర్గమైన ప్రవీణ్, నవీన్, మరో ఏడుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

వాహనాల తనిఖీ

ఆత్మకూరు : పట్టణంలోని మెయిన్ బజార్, సోమశిల రోడ్ సెంటర్, బైపాస్ రోడ్డు, నెల్లూరుపాళెం తదితర ప్రాంతాల్లో సీఐ జి.వేణు గురువారం సాయంత్రం వాహనాల తనిఖీలు చేశారు. పలువురు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తుండడంతో పాటు వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో వారిని మందలించారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ సూచించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్యవర్గ సభ్యులు

ఆత్మకూరు : పట్టణంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ కార్యాలయ ఆవరణలో ఏపీయూడబ్ల్యూజే ఆత్మకూరు డివిజన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆ సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని జిల్లా కార్యదర్శి సీహెచ్ మస్తాన్‌రెడ్డి ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని పలువురు విలేకరులతో పాటు పట్టణానికి చెందిన పలు కళాశాలల విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. సుమారు 60 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ విలేకరుల సమస్యలను పరిష్కరించడంలో ఏపీయూడబ్ల్యూజే అగ్రస్థానంలో ఉంటుందన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి సాధిక్‌హుస్సేన్, ఎస్‌ఆర్‌జేడీ కళాశాల ప్రిన్సిపల్ సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు, జేవీవీ సభ్యులు ప్రసాద్, సంధాని, శ్రీహరి పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలియజేయాలి

అల్లూరు : ఓటర్ల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై వివిధ పార్టీల బూత్‌లెవల్ ఏజెంట్లతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రభుత్వం నియమించిన బీఎల్‌ఓలకు బూత్‌లెవల్ ఏజెంట్లు సహకరించాలని, త్వరితగతిన ఓటర్ల జాబితా ప్రక్షాళన, మార్పులు చేర్పులు, మైగ్రేషన్ వంటివి ఈనెల 21లోపు పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎటువంటి అవాంతరాలు జరగకుండా చూసుకునే బాధ్యత బీఎల్‌ఓలదేనన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు నీలం సాయికుమార్, భాస్కర్, ఉస్మాన్, సుధ, కరుణాకర్, శ్రీను, జంషీర్, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



వివిధ పార్టీల నేతలతో మాట్లాడుతున్న కమిషనర్ ఫణికుమార్

సొసైటీ చైర్మన్ల బాధ్యతల స్వీకరణ



కలిగిరి : మస్తాన్‌రెడ్డిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



సీతారామపురం : తిరుపతయ్యకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

కలిగిరి : కలిగిరిలోని ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్‌గా బొర్రా మస్తాన్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు తగ్గట్లుగా రైతులకు మేలు చేసేలా పనిచేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన చైర్మన్‌ను సన్మానించారు. సీఈఓ కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు బొర్రా మాల్యాద్రిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, తిరుపాలురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంగళరెడ్డి, యనమల మాల్యాద్రి పాల్గొన్నారు.

సొసైటీ అధ్యక్షుడిగా తిరుపతయ్య

సీతారామపురం : మారంరెడ్డిపల్లి సహకార సొసైటీ అధ్యక్షుడిగా రామిశెట్టి తిరుపతయ్య ఎన్నికవగా ఆయన పదవీ బాధ్యతల కార్యక్రమానికి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతయ్యకు ధ్రువీకరణ పత్రం అందించారు. వైఎస్సార్‌సీపీ నేతలు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, పాశెం రమణయ్య, బాలినేని మాబయ్య, తిరుపాలు, చలసాని రమణయ్య, గుర్రం సుబ్బయ్య, ఈరి ప్రసాద్, జయపాల్, పిచ్చయ్య పాల్గొన్నారు.

సస్యరక్షణ తప్పనిసరి

చేజర్ల(సోమశిల) : ఈ సీజన్‌లో రైతులు సస్యరక్షణ చర్యలను తప్పనిసరిగా పాటించాలని, పంటను ఆశించే పురుగులను గుర్తించి మందులను పిచికారీ చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు దేవసేనమ్మ అన్నారు. అనంతసాగరం మండలంలోని లింగంగుంట రైతు భరోసా కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల ఏఓ పి.శ్రీధర్‌రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.నాగేంద్ర పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత



ఉదయగిరి : మండలంలోని తిరుమలాపురం పంచాయతీ గుడినరవ ఎస్సీ కాలనీకి చెందిన రమేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందడంతో అతని భార్య షాలినికి తిరుమలాపురం ఎంపీటీసీ సభ్యుడు అంబటి భాస్కర్‌రెడ్డి గురువారం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. రమేష్ మృతితో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని గ్రామస్తులు ఎంపీటీసీ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి తనవంతుగా ఆర్థిక సాయం అందించారు. మాజీసర్పంచ్ బాలిబోయిన వెంకటేశ్వర్లు, స్థానికుడు చినఅంకయ్య పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

- క్రికెట్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న జేసీఎస్ కన్వీనర్ ఆదిశేషయ్య

ఆత్మకూరు : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, తద్వారా తల్లిదండ్రులకు, సొంతూరికి మంచి పేరు తీసుకురావాలని వైఎస్సార్‌సీపీ నేత, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య ఆకాంక్షించారు. ఆత్మకూరు పట్టణంలో సూపర్–7 క్రికెట్ టీమ్ ఆధ్వర్యంలో లీగ్ పోటీలను ఆయన చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఎస్‌ఆర్‌జేడీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన పోటీలు తొలిరోజు ఉత్సాహంగా సాగాయి. అనంతరం ఆదిశేషయ్య మాట్లాడుతూ క్రీడల్లో ప్రావీణ్యం కనబరిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్ ఉంటుందన్నారు. అనంతరం ఆయన్ను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.